క్లుప్తంగా

క్రీడాదుస్తులు అందజేత



కరీంనగర్: రంగారెడ్డి జిల్లాలో ఈనెల 9 నుంచి 11 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనే కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ మహిళల జట్టుకు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడాదుస్తులు పంపిణీ చేశామని సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ తెలిపారు. సంస్థ సంయుక్త కార్యదర్శి గోగూరి శ్రీధర్‌రెడ్డి ప్రోత్సాహంతో 16 మంది క్రీడాకారులకు దుస్తులు అందజేశామన్నారు. జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్, శ్రీనాథ్‌రెడ్డి, సభ్యులు గోగురి శ్రీధర్‌రెడ్డి, రమణ, వేణుగోపాల్‌శర్మ పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రాంచంద్రం, నాయకులు

హుజూరాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట 9న నిర్వహించే నిరసన కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్రం మాదిగ అన్నారు. పట్టణంలోని బుడగజంగాల కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వర్గీకరణ చట్టం చేసే అధికారాన్ని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తూ తీర్పు వెలువరించిందని, తీర్పుకు లోబడి ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉందన్నారు. కానీ వర్గీకరణ లేకుండా 11 వేల టీచర్ ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయటం మూలంగా మాదిగలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు తెలంగాణలో ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయొద్దంటూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు మాదిగలంతా నల్లజెండాలతో నిరసన ర్యాలీ ప్రదర్శించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారెపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, డాక్టర్ తడికమల్ల శేఖర్, బేడ బుడగ జంగాల నాయకులు తూర్పాటి రాజు, మోతె సమ్మయ్య, పురాణ సమ్మయ్య, తూర్పాటి తులసి రామ్, పర్థం రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



పోస్టల్ స్టాంపులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని తపాలాశాఖ కార్యాలయంలో మంగళవారం తపాలాశాఖ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫిలాటెలీ స్టాంపులను ప్రదర్శించగా కింగ్స్ ఆఫ్ హాబీగా స్టాంపులు సేకరించడాన్ని ఫిలాటెలీ పిలవడం జరుగుతుందని తపాలశాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ మోహన్ పేర్కొన్నారు. ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులకు స్టాంపులపై అవగాహన ప్రాముఖ్యత గూర్చి వివరించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ పోస్ట్‌మాస్టర్ అమర్నాథ్‌రెడ్డి, తపాలా సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న స్నేహితులు

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఉచ్చిలి కుమార్ కుటుంబాన్ని మంగళవారం బాల్య స్నేహితులు పరామర్శించి రూ.12 వేలు అందించారు. పరామర్శించిన వారిలో బాకారపు భిక్షపతి, నాంపల్లి ఓదెలు, కాల్వ దేవేందర్, సంపత్, కుమారస్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

ఇల్లందకుంట: వృత్తిలో భాగంగా గీతకార్మికుడు తోడేటి వేణు మంగళవారం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి.. తోటి కార్మికులు చికిత్స నిమిత్తం జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు. వేణుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని టేకుర్తి గౌడ సంఘం అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సర్వాయి పాపన్నమోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తోడేటి జితేందర్‌గౌడ్ కోరారు.

సన్మానం

వీణవంక: వీణవంక తహసీల్దార్‌గా గుర్రం శ్రీనివాస్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా సర్వాయి పాపన్న గీతకార్మిక సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లు, రాజయ్య, మధు, రాజారాం, రమేశ్, సదానందం, మొగిలి, శ్రీనివాస్, రామస్వామి, రాజు, స్వామిగౌడ్ తదితరులున్నారు.



పది రోజులు ఇంట్లో సందడి



గంగాధర: బతుకమ్మ వచ్చిందంటే పది రోజులు ఇంట్లో సందడి వాతావరణం ఉంటుంది. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు పెద్దబతుకమ్మ వరకు తొమ్మిది రోజులు, ఆ తర్వాత దసరాతో పది రోజులు ఊరంతా ఆటపాటలతో సందడిగా ఉంటుంది. దుర్గామాత మండపాల వద్ద కోలాటం, దాండియా సంబరంగా జరుపుకుంటాం. పెద్ద బతుకమ్మ రోజు మధురానగర్ కూడలి రద్దీగా ఉంటుంది.

– వేముల లావణ్య, మధురానగర్

ఉత్సాహంగా ఆడుకుంటాం



గన్నేరువరం: మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చడం పండుగ ప్రత్యేకత. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ అందంగా కనబడుతోంది. పూలపైనా గౌరమ్మగా పసుపు ముద్దను ఉంచి కొలుస్తుంటాం.

– పీసు పద్మ, గృహిణి, పీసుపల్లి

సంతోషంగా గడుపుతాం



గంగాధర: బతుకమ్మ పండుగ రోజులను ఏటా సంతోషంగా గడుపుతాం. చిన్న బతుకమ్మ ఆడుకున్నన్ని రోజులు చుట్టుపక్కల వారు కలుస్తారు. పెద్ద బతుకమ్మ రోజు అందరం ఒకచోట బతుకమ్మ ఆడుతుంటే ఎంతో సంబురంగా ఉంటుంది. చదువు, ఉద్యోగం కోసం దూరప్రాంతాలకు వెళ్లిన వారందరు పండుగకు ఇంటికి చేరుకుంటారు. తెలంగాణ ప్రజల ప్రత్యేక పెద్ద పండుగ బతుకమ్మ.

– నాగారపు జ్యోతి, గోపాల్‌రావుపల్లి

బతుకమ్మ సంబురాలు



చొప్పదండి: బతుకమ్మ వేడుకల్లో మహిళలు



హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి ఆవరణలో..



మానకొండూర్‌లో...



శంకరపట్నం: బతుకమ్మ ఆడుతున్న అధికారులు, ఉద్యోగులు



మానకొండూర్: శ్రీనివాస్‌నగర్‌లో ఇంటినుంచి బతుకమ్మను తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు



మానకొండూర్: శ్రీనివాస్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ

మానకొండూర్: మండలంలోని శ్రీనివాస్‌నగర్, రాఘవపూర్, తోటకుంటపల్లి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి, రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ కూడలివద్ద పెట్టి ఆడిపాడారు. అనంతరం గ్రామ శివారులోని కుంట, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

చొప్పదండి: పట్టణంలోని రాంనగర్ 9వ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్ పెరుమాండ్ల మానస, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు కోమల, మల్లీశ్వరిపాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆసుపత్రిలోని మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలు తయారు చేసి ఆడిపాడారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో సుధాకర్‌రావు, సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఏవో నారాయణరెడ్డి ఉన్నారు.

శంకరపట్నం: మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీరాజ్, రెవెన్యూ, ఈజీఎస్, అంగన్‌వాడీ, ఐకేపీ వీవో అధ్యక్షులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్,ఏపీవో శారద, ఏపీఎం సుధాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





శంకరపట్నం: బతుకమ్మ ఆడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ వీవోలు, బతుకమ్మతో ఏపీవో శారద, తదితరులు



శంకరపట్నం: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని అంబాల్‌పూర్ చెరువు మత్తడికి గండి పడింది. సంబంధిత అధికారులు మరమ్మతు చేయకపోవడంతో నీరంతా దిగువకు వెళ్తోందని, మరమ్మతు చేసి నీరు వృథాకాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కవిత, డీఈ, సెల్ నంబర్: 91778 12458

బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలన



చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అధికారులు, నాయకులు

చొప్పదండి: బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో మహిళలకు ఇబ్బంది లేకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు. పట్టణంలో బతుకమ్మ ఆడే ప్రదేశాలను మంగళవారం పరిశీలించారు. పాత హనుమాన్ దేవాలయం వద్ద బోరుబావి కోసం భూమిపూజ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. దుర్గా మండపాల వద్ద పూజలు చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, చందు, పురం రాజేశం, ముద్దసాని రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





చొప్పదండి పట్టణంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు, బోనాలతో శోభాయాత్ర

దుర్గాదేవి నమోస్తుతే

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో జోగినిల బోనాలు, భవాని మాలధారణ భక్తులతో శోభాయాత్ర నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, ఎస్‌ఐ అనూష యాత్రను ప్రారంభించారు. ఆలయ చైర్మన్ వెంకటేశ్, చంద్రశేఖర్‌గౌడ్, రవీందర్, లక్ష్మయ్య, రాజయ్య, సత్యనారాయణ ఉన్నారు. పట్టణంలోని వాసవీమాత ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో చండీహోమం నిర్వహించారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి 24వ వార్డు గణేశ్‌నగర్‌లో అమ్మవారు సంతోషిమాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేశ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం నిర్వహించారు. తహసీల్దార్ రమేష్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, మార్కెట్ కార్యదర్శి మల్లేశం, నాయకులు రవి, రాజు, అనిల్, విజేందర్, విజయ్ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

చిగురుమామిడి: లంబాడిపల్లి గ్రామం దుర్గామాత మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. స్నేహమిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, విగ్రహదాత కళవ్వ, సంపత్, కమిటీ సభ్యులు నాగరాజు, సుమంత్‌రెడ్డి, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు, కిరణ్ పాల్గొన్నారు.





జమ్మికుంట: తహసీల్దార్ రమేశ్, భక్తుల పూజలు, చిగురుమామిడి: లంబాడిపల్లిలో కుంకుమ పూజ

కేంద్ర బృందం పర్యటన



సర్వాయిపేటలో ఈజీఎస్ పనుల పరిశీలన

సైదాపూర్: మండలంలోని సర్వాయిపేట, రాములపల్లిలో మంగళవారం సెంట్రల్ టీం(నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం) సభ్యులు అఖిల్, రాజేశ్ పర్యటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, నర్సరీలు, నీటి నిర్వహణ, ఫీడర్ చానల్, ఉపాధి హామీ, అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. ఫించనుదారులు, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఏపీవో సత్యనారాయణ, స్వచ్ఛభారత్ టీం మెంబర్ రమేశ్, మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నియామకం



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్ టీజీ పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హైదరాబాద్‌లో 7, 8వ తేదీలల్లో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. చంద్రమోహన్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అవకాశం కల్పించేందుకు కృషి చేసిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రు సురేశ్, గుండు కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సైదాపూర్: పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో మండలం నుంచి అత్యధికంగా ఉపాధ్యాయులు నియామకం కావడంపట్ల మండల అధ్యక్షుడు గడిపె సహోదర్, ప్రధాన కార్యదర్శి రమేశ్ మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కమిటీ నియామకం జరిగింది. మండలం నుంచి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్‌రెడ్డి(వెన్నంపల్లి), ఉపాధ్యక్షులుగా రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, అమరేందర్‌రెడ్డి, సెక్రెటరీలుగా తిరుపతిరెడ్డి, రఘోత్తంరెడ్డి నియామకమయ్యారు. కమిటీలో మండలం నుంచి ఎక్కువ టీచర్లకు ప్రాతినిధ్యం లభించడంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సహోదర్ పేర్కొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

వీణవంక: మండలంలోని ఘన్ముక్కుల మోడల్ స్కూల్ విద్యార్థులు వృత్తి విద్యా ఇంటర్న్ షిప్(టూరిజం, హాస్పిటాలిటీ)లో భాగంగా కరీంనగర్‌లోని శ్వేత హోటల్‌ను సందర్శించారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు పది రోజుల శిక్షణలో ప్రయోగపూర్వక జ్ఞానాన్ని పొందుతారని ప్రిన్సిపాల్ మొయిజ్‌బేగ్ తెలిపారు. నిజజీవితంలో రాణించడానికి భవిష్యత్‌లో ఉపయోగపడుతుందన్నారు. ట్రైనర్ లక్ష్మీకాంత్, తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ చందన, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. క్యాటరాక్ట్, కంటిపొరల సమస్యలపై పలువురిని ఆపరేషన్ కోసం రెఫర్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు మహిళలకు ఆరోగ్య కిట్లు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలేందర్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు మహేశ్, నరేందర్, ఏఎన్ఎంలు రాధా, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి 'బండి'ని కలిసిన రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు



వినతిపత్రమిస్తున్న మిల్లర్ల సంఘం నాయకులు

శంకరపట్నం: రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్‌లో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అవుట్‌అండ్ రేషియో, ఎఫ్‌సీఐ ఇబ్బందులను మంత్రికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రారైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, జాయింట్ కార్యదర్శి చల్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు తనుకు సురేశ్, ప్రధానకార్యదర్శి వంగ జనార్ధన్, కోశాధికారి రమేశ్, ఉపాధ్యక్షుడు తిరుపతి, రాజేందర్, రవి పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి

జమ్మికుంట: రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవి కోసం మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన పింగిళి రాకేశ్ ముదిరాజ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేఖ అందించారని మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఏళ్లుగా కృషి చేశారని, కష్టపడి పనిచేసే కార్యకర్త రాకేశ్‌కు గుర్తింపు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నట్టు తెలిపారు.

'దళితబంధు' నిధులు విడుదల చేయాలి

జమ్మికుంట: హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు లబ్ధిదారులకు రెండో విడుత నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మంగళవారం పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు. మొదటి విడుతగా రూ.ఐదులక్షలు అందజేశారని రెండో విడుత నిధులు మంజూరు చేయాలని, అనేక వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని , పెట్టుబడి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసి, ఫ్రీజ్ చేశారని, జిల్లా అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా లబ్ధిదారులకు న్యాయం జరగక ఆందోళన, రాస్తారోకోలు చేస్తున్నారని, దళితుల అభివృద్ధికి సహకరించాలని వినతిప్రతంలో పేర్కొన్నారు.

సీడీ ఆవిష్కరణ



సీడీనీ ఆవిష్కరిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జి

హుజూరాబాద్‌రూరల్: పట్టణ శివారు కేసీ క్యాంపులోని ఏసీపీ కార్యాలయంలో సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ నేతృత్వంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని మంగళవారం ఏసీపీ శ్రీనివాస్‌జి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్లు కొండం శ్రీధర్‌రెడ్డి, మహమ్మద్ అంకూష్, ప్రముఖ కవి గాయకుడు, రచయిత మేకల నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బహుజన బతుకమ్మ పాట

వీణవంక: హుస్నాబాద్ పట్టణంలో జరిగిన బహుజన బతుకమ్మ వేడుకల్లో మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, కళాకారుడు గోనెల సమ్మయ్య రాసి, పాడిన బతుకమ్మ పాటను మంత్రి పొన్నం ప్రభాకర్, అరుణోదయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు విమలక్క ఆవిష్కరించారు. ఈసందర్భంగా గోనెల సమ్మయ్య మాట్లాడుతూ.. డీజే, దాండీయా కోలాటం ఆడుతూ తెలంగాణ పువ్వుల పండుగను చెడగొట్టదని, మన తెలంగాణ సాంస్కృతిని, సంప్రదాయాలను ముందు తరలాకు అందించడానికి పాట రాశానని తెలిపారు. అనంతరం సమ్మయ్యను మంత్రి ఘనంగా సన్మానించారు.

ఓటరు జాబితాపై సమీక్ష



సమీక్ష జరుపుతున్న ఆర్డీవో రమేశ్‌బాబు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై వివిధ పార్టీల నాయకులతో ఆర్డీవో రమేశ్‌బాబు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీల ఎన్నికల దృష్ట్యా వార్డుల వారీగా రూపొందించిన ఓటరు జాబితాలో సందేహాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబు, సీపీఎం మండల ఇన్‌చార్జి శంకర్, టీడీపీ నాయకుడు కామని రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు ములుగు శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు మంద సమ్మయ్య తదితరులు ఉన్నారు.